క్లుప్తంగా

మొరం అక్రమంగా తరలిస్తే చర్యలు

దామెర: మొరం అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై కొంక అశోక్ అన్నారు. మండలంలోని పసరగొండ నుంచి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్లను ఒగ్లాపూర్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టిప్పర్లను తనిఖీ చేశామని, అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. దీంతో రెండు టిప్పర్లను స్వాధీనం తీసుకుని సంబంధిత యజమానులపై కేసులు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు



ఆత్మకూరు : మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్క సుమలత ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఈ ఏడాది సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

రామన్నపేట : ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేశాయిపేట ప్రాంతంలో పేకాడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. కొత్తవాడకు చెందిన దేవర రాము, బయ్య సాంబ, రాగం ఆదినారాయణ, కర్రె రవిను అరెస్ట్ చేసి వీరి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు రూ. 4750 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గొండ అనిల్‌కుమార్, పూర్ణచందర్, పవన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

వరంగల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని శ్రీమేధా కాలేజీ చైర్మన్, రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ అన్నారు. నర్సంపేట రోడ్డు ఎల్బీనగర్‌లోని శ్రీమేధా జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. వేడుకల్లో డైరెక్టర్ కార్తీక్ గౌడ్, వీరన్నగౌడ్, నరేష్ గౌడ్, హరీష్ పాల్గొన్నారు.

నరేష్‌పై దాడి చేయడం సరికాదు

ఖిలా వరంగల్: అయ్యప్ప స్వాములు నాస్తికవాది బైరి నరేష్‌పై ద్వేషం పెంచుకుని దాడులు చేయడం సరికాదని, ఏటూరునాగరంలో అతనిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేడ్కర్ వాది మైదం సంజీవ తెలిపారు. మంగళవారం ఖిలావరంగల్ పడమరకోట అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ వాదులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నాస్తికుడైన నరేష్‌ను అయ్యప్ప స్వాములు క్షమించి వదిలేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రవన్న, భిక్షపతి, సుద్దాల నాగరాజు, తీగల జీవన్, కృష్ణ, శ్రీనివాస్, విజయ్, ప్రేమ్‌సాగర్, సాగర్, చేరాలు, పాల్గొన్నారు.

పరిశోధనపత్రం సమర్పణ

కేయూ క్యాంపస్: తమిళనాడు రాష్ట్రం వెల్లూరులోని వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గత నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించిన ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ 48వ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్‌లో కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ కుంట అయిలయ్య తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ది క్రైసిస్ ఆఫ్ ది 21 సెంచరీ అండ్ దివే ఫార్వర్డ్ అనే అంశంపై పత్రాన్ని సమర్పించారు. అలాగే రిలేషన్ బిట్వీన్ మార్బిడిటీ అండ్ వుయినరేబుల్ గ్రూప్స్ అనే అంశంపై నిర్వహించిన టెక్నికల్ సెషన్‌కు అయిలయ్య అధ్యక్షత వహించారు.

రేపు వరద దత్తక్షేత్రంలో అనఘాష్టమి వ్రతం

హన్మకొండ కల్చరల్ : వరంగల్ ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో మార్గశిర బహుళ అష్టమి గురువారం వెయ్యి మంది జంటలతో సామూహిక అనఘాష్టమి వ్రతాలను నిర్వహిస్తున్నామని దత్త క్షేత్రం ట్రస్ట్ సభ్యులు వైవీ వామనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దత్తపీఠం ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సామూహిక వ్రతాలు ప్రారంభమవుతాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సన్మానం

మడికొండ: నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం నవయుగ విద్యా సంస్థల అధినేత గోపు లింగారెడ్డిని ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సుధాకర్, తుల రవి, మన్నె చంద్రయ్య పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థమే ప్రజాపాలన



దామెర : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



శాయంపేట : కౌంటర్లను పరిశీలిస్తున్న హరిప్రసాద్

- బారులుదీరిన ప్రజలు
- దరఖాస్తులు స్వీకరించిన అధికారులు
- ఐనవోలులో పాల్గొన్న ఎమ్మెల్యే 'కేఆర్'



ఆత్మకూరు : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

దామెర : ప్రజల సౌకర్యార్థమే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత అన్నారు. మండలంలోని పులుకుర్తి, కోగిల్వాయి గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీలు మౌకికిరణ్, సంధ్యాఅశోక్, ఉప సర్పంచ్‌లు మెంతుల రాజు, గోల్కొండ సాంబయ్య, విద్యుత్ ఏఈ గుర్రం రమేష్, డీటీ ఖురేషి, ఆర్ఐ సంపత్‌రెడ్డి, ఏపీఎం యూనీస్, ఏపీఓ శారద గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు 5011 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు. ఆరు గ్యారంటీలకు 4,375 దరఖాస్తులు రాగా రేషన్‌కార్డు, ఇతర సమస్యల పరిష్కారం కోసం 636 దరఖాస్తులు వచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

శాయంపేటలో..

శాయంపేట : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు స్వీకరణ కౌంటర్లను మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ తనిఖీ చేశారు. గ్రామస్తులు దరఖాస్తు ఫారాలను సమగ్ర సమాచారంతో నింపి ఇస్తున్నారా అని అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైన సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ మాట్లాడుతూ.. ఇప్పటికే 2వేల దరఖాస్తులు పంపిణీ చేశామని, మరిన్ని దరఖాస్తుల కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని ఎంపీపీ మార్క సుమలత అన్నారు. మంగళవారం మండలంలోని కటాక్షపూర్‌లో ప్రజాపాలనలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని, అందరి దగ్గరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. ఏ పథకానికి దరఖాస్తు చేస్తున్నారో స్పష్టంగా రాయాలని అన్నారు. సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీఓ చేతన్‌కుమార్, అగ్రికల్చర్ ఏఈఓ మానస, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నషిమా, సీసీ సాంబారెడ్డి, ఉప సర్పంచ్ ఓన్నాల సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి సృజన, వార్డు సభ్యులు కుడుతల రమేష్, ఓన్నాల భిక్షపతి, మారుపల్లి సూర్యకుమారి, ఐరబోయిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ అందజేస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఐనవోలు : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. మంగళవారం నందనం గ్రామంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో పాల్గొన్న ఆయన.. దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందొద్దని, పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు క్యూలైన్ పాటించాలన్నారు. ఎవరు కూడా నిరాశ చెందవద్దని సూచించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారికి సరైన సలహాలు సూచనలు అందించాలన్నారు. అవసరమైతే దరఖాస్తు చేసుకునే గడువు సమయాన్ని పెంచుతామని అన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు అందించిన పుస్తకాలను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జెడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, తహసీల్దార్ విక్రమ్‌కుమార్, సర్పంచ్ యాకర మంజుల, ఎంపీటీసీ జెట్టబోయిన లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు రాజీరెడ్డి, సమ్మెట మహేష్, జీపీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీల రగడ

మంగళవారం నందనం గ్రామసభ అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్యే నాగరాజు వస్తున్నాడన్న సమాచారం మేరకు కాంగ్రెస్ శ్రేణులు పెద్దెత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాగా ఈ అంశం కాంగ్రెస్ శ్రేణుల మధ్య గొడవకు దారి తీసింది. పార్టీని పట్టుకుని ఏళ్ల తరబడి సేవ చేసిన వారికి గుర్తింపు లేకుండా ఇటీవల పార్టీలో చేరిన వారు ఇష్టారీతిన సీనియర్లను గుర్తించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు వర్గాలుగా మారి ఒకరు పెట్టిన ఫ్లెక్సీలను మరోకరు తొలగించారు. దీంతో గ్రామంలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా మొదటగా అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం మండల పార్టీ అధ్యక్షుడి ఇంట్లో సమావేశమై పార్టీ నాయకులు గొడవలకు దిగడం సరికాదనది హితబోధన చేశారు. అందరు కలిసి ముందుకెళ్లాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

బంకుల వద్ద బారులు..



కమలాపూర్ : పెట్రోల్ బంక్ వద్ద బారులుదీరిన వాహనదారులు

కమలాపూర్ : దేశ వ్యాప్తంగా బుధవారం నుంచి మూడు రోజుల పాటు పెట్రోల్ బంకులు బంద్ అని సోషల్ మీడియాలో వదంతులు వచ్చిన నేపథ్యంలో మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు బారులుదీరారు. పెట్రోల్ ట్యాంకర్ల యజమానులు సమ్మెకు దిగిన నేపథ్యంలో మూడు రోజుల పాటు పెట్రోల్ బంకులు బంద్ అని సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. పెట్రోల్ ట్యాంకర్ల యజమానులు సమ్మె విరమించిన విషయం తెలియని వాహనదారులు మంగళవారం రాత్రి కమలాపూర్‌లోని ఐటీసీ పెట్రోల్ బంక్ వద్ద ఇలా పెట్రోల్, డీజిల్ కోసం ఎగబడ్డారు.

'రైతుబంధు' జమ చేయాలి

వేలేరు : రైతుబంధు డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఎర్రబెల్లి ఉపసర్పంచ్ అల్లం సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అధికారంలోకి వస్తే డిసెంబర్ 9వ తేదీన 2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా పేరుతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన విషయం గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రైతుబంధు జమకాకపోవడంతో రైతులు ఎరువుల కొనుగోళ్ల విషయంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీల దరఖాస్తుల్లో ఆధార్, రేషన్‌కార్డుల జిరాక్స్ కాపీలు తీసుకున్నారని, కానీ మళ్లీ గ్యాస్‌బుక్కు, కరెంట్ బిల్లు, ఉపాధిహామీ జాబ్ కార్డు తీసుకురావాలంటు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు.

సీఎండీని కలిసిన నాయకులు



సీఎండీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఆత్మకూరు : టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రావు, తిరుపతిరెడ్డిని సీఐటీయూ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, అన్మాన్ కార్మికులు బూర వరణ్‌గౌడ్, పూర్ణచారి, అక్కినపల్లి అరుణ్‌కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మారలేదు



మాట్లాడుతున్న రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వారి తీరు మారలేదని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మల్లికుదుర్ల గ్రామంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక ఎంపీపీ సమ్మిరెడ్డి తన స్థాయిని మరిచి సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేరిస్తే ప్రజలు ఎందుకు ఆదరించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం దివాళా తీసిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంతమందికి రేషన్ కార్డులు, డబుల్‌బెడ్రూం ఇళ్లు, దళితబంధు, బీసీబంధు, పేదలకు ఇచ్చిన హామీలను ఎందుకు నేరవేర్చలేదని ప్రశ్నించారు. స్థాయిని మరిచి విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, చిల్పూర్ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్, బొందయ్య, నార్లగిరి ప్రవీణ్, భట్టు సాగర్, రమేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

కౌగిలింత.. ఏంత వెచ్చదనమో



పరకాల: రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుండటంతో మనుషులే కాదు.. జంతువులు సైతం గజగజ వణికిపోతున్నాయి. కొత్త సంవత్సరం వేడుకల్లో ఒక వైపు ప్రజలు ఎంజాయి చేస్తుండగా.. ఓ కాంప్లెక్స్ భవనంపై రెండు వానరాలు చలిని భరించలేక వెచ్చదనం కోసం కౌగిలింతతో చలి నుంచి తట్టుకునే ప్రయత్నం చేస్తుండగా సాక్షి క్లిక్ మనిపించింది.

అద్దె బస్సుల యజమానుల సమస్యలు పరిష్కరించాలి



ఆర్‌ఎంకు వినతిపత్రం అందిస్తున్న అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం నాయకులు

హన్మకొండ: ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కం ప్రభాకర్, వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రామిరెడ్డి కోరారు. మంగళవారం హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఆర్‌ఎం జాస్తి శ్రీలతను హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ముందుగా ఆర్‌ఎంకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, ఓవర్‌లోడ్‌లో బస్సుల కమాన్ పట్టీలు విరుగుతున్నాయని, డీజిల్ కేఎంపీఎల్ తగ్గిందని, టైర్లపై భారం పెరిగి ఆవి పేలిపోతున్నాయన్నారు. ఆర్‌ఎంను కలిసిన వారిలో హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కె.సదానందం, వెంకటేశ్వర్లు, పి.కుమార్, వి.వెంకట్ రెడ్డి ఉన్నారు.

బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా డాక్టర్ పృథ్వీరాజ్



అవార్డు అందుకుంటున్న పృథ్వీరాజ్

కేయూ క్యాంపస్: వాసవి క్లబ్ బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా అవార్డు–2023 సంవత్సరానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీ రాజ్‌కు లభించింది. వరంగల్‌కు చెందిన పృథ్వీరాజ్ 2023లో వాసవి క్లబ్ రీజినల్‌లోని క్లబ్‌ల ద్వారా అందించిన సేవలకు గత నెల 30న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రకటించింది. బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా అవార్డును ఈనెల 1న రాత్రి వాసవి క్లబ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును క్లబ్ జిల్లా గవర్నర్ రవ్వాగీత చేతులమీదుగా అందుకున్నారు. పృథ్వీరాజ్ తన రీజినల్ వాసవి క్లబ్‌ల ద్వారా గత ఏడాది కాలంగా కొందరి పేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, స్పోర్ట్స్ మీట్, విద్యార్థులకు పలువురికి నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు, పుస్తకాలు, యనిఫాంల పంపిణీ, ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహకాలు అందజేశారు.

అంగన్‌వాడీ పిల్లలకు పలకల పంపిణీ



హసన్‌పర్తి: రెండో డివిజన్ గుండ్లసింగారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. చారిటబుల్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేంద్రపసాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కాజీపేట అర్బన్ : 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట పద్మశాలి సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను న్యూశాయంపేటలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం ఎంజీ రోడ్డులోని శ్రీఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు శ్రీ కాసం నమశివాయ తెలిపారు. మంగళవారం వరంగల్ నగరంలోని వేణుగోపాల్‌స్వామి దేవస్థానంలో అధ్యక్షుడు ఇరుకుల రమేశ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

విద్యార్థులకు అభినందనలు

హన్మకొండ అర్బన్ : డిసెంబర్ 28న జరిగిన సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఆల్ స్టైల్స్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో టీం కట్టా విభాగంలో గెలుపొంది గోల్డ్ మెడల్స్ సాధించిన ఎస్ఆర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు రాహుల్, శ్రీమాన్ రెడ్డి, సతీష్, గౌరీశ్వర్‌లను ఎస్ఆర్ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్, రిజిస్ట్రార్ అర్చనరెడ్డిలు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.

ఎయిడ్స్ అంటువ్యాధి కాదు

మడికొండ: ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని హెచ్ఈఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ, వార్డు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు స్పందన కళారంజని కళాకారులతో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై కళాజాత కార్యక్రమాన్ని మడికొండ చౌరస్తాలో నిర్వహించారు.

అమ్మవారికి గాజుల సమర్పణ



గాజులు సమర్పిస్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ విగ్రహాలు

ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ధనుర్మాస పూజల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి గాజుల సమర్పణ కార్యక్రమాన్ని అర్చకులు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి ఆచార్యులు మాట్లాడుతూ.. ధనుర్మాస పూజల్లో మంగళవారం 18వ రోజు గోదా అమ్మవారు స్వయంగా స్తుతించిన తిరుప్పావైలోని విశేషమైన 18వ పాశురం(పాట) అనుసందానం చేయడం జరిగిందన్నారు. కాగా ఆలయంలో ఉత్సవ మూర్తులుగా ఉన్న లక్ష్మి, పద్మావతి, అలర్మేల్‌మంగ, సీత, గోదా అమ్మవార్లతో పాటు ధ్రువమూర్తిలో ఉన్న లక్ష్మి అమ్మవారికి గాజులను మాలలుగా చేసి సమర్పించే కార్యక్రమం మహిళలతో విశేషంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, సర్పంచ్ కంజర్ల రమేష్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా శ్రీరాముడి అక్షింతల పంపిణీ



ఆత్మకూరు : అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



శాయంపేట : అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఆత్మకూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో అయోధ్యతీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీరాముడి అక్షింతల పంపిణీ మంగళవారం వైభవంగా జరిగింది. గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరిస్వామి ఆలయంలో అయోధ్య రామమందిర తీర్థట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. వరంగల్ గ్రామీణ ప్రాంత ప్రచార కర్త జి.విష్ణు, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు లెక్కల జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరం ఈ నెల 22వ తేదీన ప్రాణప్రతిష్ట చేపడుతున్నట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో 500మంది వేద పండితులతో పూజలు నిర్వహించి గ్రామగ్రామాన అక్షింతల పంపిణీ చేశామని, ఈనెల 15వ తేదీ వరకు కొనసాగిస్తామన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ భిక్షపతి, నాయకులు రాజీరెడ్డి, సాయిరెడ్డి, రమేష్, మొగిలి, తిరుపతి, రాజు, సదానందం, శ్రీనివాస్‌రెడ్డి, లింగమూర్తి, రవీంద్రచారి, ప్రభాకర్‌రెడ్డి, నవీన్, తిరుపతి పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



కళాజాత నిర్వహిస్తున్న కళాబృందం సభ్యులు

వేలేరు : గ్రామాల్లోని యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై హరిత అన్నారు. మండల కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కళాజాత ఆకట్టుకుంది. వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, చేతబడి, గుట్కా, గంజాయి వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. మద్యం, గుడుంబా బారిన పడి యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని అవగాహన కల్పించారు. సర్పంచ్ మాధవరెడ్డి, కళాజాత ఇన్‌చార్జ్ నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, కానిస్టేబుల్ రాజు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



వేలేరు : అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేయడం అదృష్టంగా బావిస్తున్నానని వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ దంపతులు అన్నారు. మంగళవారం స్థానిక రుద్ర రామేశ్వరాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా కలిసి ఉండాలన్నదే తమ అభిప్రాయమని అన్నారు. మాలధారులు పెద్దిరెడ్డి, వీరన్న, రవీందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.